NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమవారం 21-4-2025





## నూతన గృహప్రవేశం ప్రారంభోత్సవం

### హాజరైన దళిత సంఘాల నాయకులు



ఎమ్మిగనూరు మండలం సోగనూరు గ్రామంలో కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి శేఖర్ నూతనంగా నిర్మించుకున్న గృహ ప్రవేశానికి హాజరైన కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు దేవ సహాయం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఆనంద్ చైతన్య ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ టిడిపి నాయకుడు కదిరికోట అదేన్న లు నూతన గృహాన్ని సందర్శించి వారి దంపతులకు శుభాకాంక్షలు తెలిపి వారికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందించి నూతన గృహన్ని నిర్మించుకున్నటువంటి శేఖర్ కుటుంబ సభ్యులు కొత్త ఇంటిలో సుఖ సౌఖ్య సౌభాగ్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా నూతన గృహాన్ని సందర్శించిన నాయకులను అధ్యక్షులను కుటుంబీకులు దుష్యాలువాలతో సన్మానించారు.

## యేసు క్రీస్తూ మరణం పై విజయమే 'ఈస్టర్"

### బేతేస్థ సంఘంలో పాదశుద్ధి నిర్వహించిన బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా

### బేతేస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు




నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట పట్టణ కేంద్రంలోని 4 వ వార్డు నందు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ప్రపంచ క్రైస్తవులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మరణంపై యేసు గెలిచిన విజయోత్సవంగా యేసుక్రీస్తు పునరుత్థానాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రజలుఈస్టర్పండుగ జరుపుకుంటారనీ అన్నారు. ప్రపంచం మొత్తంలో కాలిగా వున్నా సమాధి ఒక్క యేసుక్రీస్తు ప్రభుదే అనీ కొన్ని వేల సంవత్సరాల క్రితం ఎంతో మంది ప్రవక్త లు ప్రవచించిన విదంగా ఆయన ఈ లోకానికి వచ్చి సిలువ వేయబడి చనిపోయి తిరిగిలేచాడని అన్నారు. అనంతరం చర్చ్ లో యేసు ప్రభు శిష్యుల పాదాలు కడిగి సేవా చేసిన విధంగా ఈ రోజు సంఘం లో పాదశుద్ధి కార్యక్రమం చేసి మాదిరి చూపించారు. ఈ కార్యక్రమం లో యేసుపాదం, బాబు, కిరణ్, భాస్కర్, జానయ్య, సురేష్, పేతురు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 2002 - 2003 ఎస్ ఎస్ సి బ్యాచ్ కొండమల్లేపల్లి జెడ్పిహెచ్ఎస్

### ఒకే వేదికపై చిన్ననాటి స్నేహితులు నెమరు వేసుకున్న ఆనాటి జ్ఞాపకాలు

### సరదాగా గడిపిన విద్యార్థిని విద్యార్థులు

### మరిచిపోలేని మరుపురాని మధుర అనుభూతులు

### వివిధ హోదాల్లో స్థిరపడిన విద్యార్థులు

### ఉపాధ్యాయుల విలువలతో కూడిన బోధనే

### పాఠశాల తరగతి గది జీవితాలను మలుపు తిప్పింది

### ఉపాధ్యాయులను సన్మానించుకున్న పూర్వ విద్యార్థులు



దేవరకొండ నీలగిరి వార్త

చిన్ననాటి జ్ఞాపకాలను మధురస్మృతులను ఒకే వేదికపై 22 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకొని ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించుకుంటూ ఆద్యంతం సరదాగా గడిపారు. కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002 -2003 ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థులు ఆదివారం కొండమల్లేపల్లిలోని సాగర్ రోడ్ లో గల వివిఆర్ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 22 సంవత్సరాల తర్వాత తిరిగి తమ తమ స్నేహితులను కలుసుకోవడం వారి యోగక్షేమాలు ఉద్యోగ వివరాలు పిల్లలు తెలుసుకోవడానికి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఎంతో దోహదం చేసిందని తెలిపారు ప్రతి రోజు పాఠశాలలో చేసిన అల్లరి ఉపాధ్యాయుల దండన ఆనాటి చిలిపి పనులు తిరిగి మళ్లీ గుర్తుకొస్తున్నాయని తెలిపారు. ఉపాధ్యాయుల బోధన తమను ఎంతో ఉన్నత స్థితికి తీసుకువచ్చాయని వారి రుణం తీర్చుకోలేమని తెలిపారు విద్యార్థినీలు సైతం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఎక్కడెక్కడో ఉంటున్న తమను ఒకే వేదికపై తీసుకువచ్చి ఆనాటి స్నేహితుల మధ్యన సరదాగా గడిపేటువంటి మంచి కార్యక్రమం అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దామర మురళి, ఉపాధ్యాయులు వనం చంద్రమౌళి, నూరుద్దీన్, జల్ల జయరాములు, కర్నాటి వెంకటేశ్వర్లు, రవీంద్రనాథ్, రఘువీరా రెడ్డి, రేపాల శ్రీనివాస్, కుంభం శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ ఫిజిక్స్ రియాసత్ అలీ ,లోకేష్, నిర్వాహకులు పాలిత్య రవి, భూతరాజు సైదులు, బండి నరేష్, ఏరుకొండ సైదులు, వస్కుల శీను, గుంటూరు భవాని, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## అనితర సాధ్యుడు చంద్రబాబు : డాక్టర్ మన్నె రవీంద్ర

### నేటి సీఎం సమర్ధవంతమైన పాలనకు చిరునామా : షేక్ జిలాని

### యువతకు ఆదర్శప్రాయుడు 'చంద్రబాబు' : పోతిరెడ్డి వెంకటరమణారెడ్డి

### ఏకైక దార్శనికుడు చంద్రబాబు : వడ్లమూడి లింగయ్య చౌదరి

### భావితరాల భవిష్యత్ " చంద్రబాబు " : మేకల బాదరయ్య యాదవ్



ఎర్రగొండపాలెం ఆర్ సి(మందా.మరియ బాబు) :నీలగిరి వార్త

ప్రజల కోసం అలుపెరగని కృషి చేస్తూ ధార్శనికతకు నిలువటద్దం.. నవ్యాంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ మాజీ చైర్మన్,ప్రకాశం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్,టిడిపి ఎర్రగొండపాలెం త్రిసభ్య కమిటీ మాజీ సభ్యులు,పశ్చిమ ప్రాంత ప్రాణదాత " డాక్టర్ మన్నె రవీంద్ర " పేర్కొన్నారు.ఆదివారం నాడు ఎర్రగొండపాలెం పట్టణంలో గల స్థానిక రవీంద్ర నర్సింగ్ హోమ్ ఆవరణలో రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో " డాక్టర్ మన్నె రవీంద్ర " నేతృత్వంలో అటహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంచి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో డాక్టర్ మన్నె రవీంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయ గగన స్థలంలో తన అసాధారణ దూర దృష్టితో ఒక నక్షత్ర సముదాయంగా ఉద్యవించిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అంటూ ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎర్రగొండపాలెం మండల మాజీ కన్వీనర్ " షేక్ జిలాని " మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో సమర్థవంతమైన పాలనకు చిరునామాగా చంద్రబాబు ప్రజల హృదయాలలో నిలిచారన్నారు.తదుపరి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ రైతు సంక్షేమ సంఘం నాయకులు " పోతిరెడ్డి వెంకట రమణారెడ్డి " మాట్లాడుతూ నిస్వార్థ రాజకీయాలతో దేశంలోనే తనదైన ముద్ర వేసుకున్న చంద్రబాబును నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.తదుపరి తెలుగుదేశం పార్టీ ఎర్రగొండపాలెం ముస్లిం మైనార్టీల సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు " షేక్ ఇస్మాయిల్ " మాట్లాడుతూ ప్రతిక్షణం ప్రజా సంక్షేమంతో ప్రతి ఆలోచన అభివృద్ధి మంత్రంతో దూసుకుపోతున్న ఆయన విజన్,ఉత్సాహం నేటి యువతకు, నేతలకు ఆదర్శప్రాయం మరియు అనుచరనీయమన్నారు.చివరగా ఎర్రగొండపాలెం కమ్మ సంక్షేమ సంఘం నాయకులు " వడ్లమూడి లింగయ్య చౌదరి " మాట్లాడుతూ భారత్ అంటే ఢిల్లీ,బొంబాయి, కలకత్తా కాదని తెలుగు రాష్ట్రంలో హైదరాబాద్,విజయవాడ,విశాఖ వంటి మహా నగరాలు ఉన్నాయని ప్రపంచానికి చాటి చెప్పిన ఏకైక దార్శనికుడు చంద్రబాబు అన్నారు.చివరగా ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు " మేకల బాదరయ్య యాదవ్ "మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు రాజకీయ వారసుడిగా చంద్రబాబు నాయుడు పోషించిన పాత్ర అభినందనీయ మన్నారు.ఈ కార్యక్రమానికి తెదేపా సీనియర్ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ దురంధరుడు " చంద్రబాబు " : గూడూరి ఎరిక్షన్ బాబు

### పనిచేసే ముఖ్యమంత్రి అంటే 'చంద్రబాబే' : కన్వీనర్ చేకూరి.సుబ్బారావు

### అసాధ్యాన్ని సుసాధ్యాంగా మార్చే శక్తి చంద్రబాబు : " గుమ్మ ఎల్లయ్య యాదవ్ "





ఎర్రగొండపాలెం టౌన్ (యం.గురవయ్య యాదవ్ ) : నీలగిరి వార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదివారం తన 75వ జన్మదినాన్ని జరుపుకుంటున్నారు.నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో చురుగ్గా ఉంటూ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన నేతగా, హైదరాబాద్‌ను ప్రపంచ ఐటీ పటంలో నిలిపిన దార్శనికుడిగా ఆయన గుర్తింపు పొందారు. ప్రస్తుతం కుటుంబ సభ్యులతో కలిసి విదేశాల్లో ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా ఆయన జన్మదిన వేడుకలు జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో భాగంగానే ఆదివారం నాడు ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎరిక్షణ బాబు చేతుల మీదగా ముందుగా కేక్ కటింగ్ చేసి తెదేపా నేతలకు కార్యకర్తలకు పంచి పెట్టడం జరిగింది.అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఇంచార్జ్ " గూడూరి ఎరిక్షన్ బాబు " మాట్లాడుతూ రాజకీయాల్లో ఏదీ శాశ్వతం కాదని..పదవి ఉంది అధికార దర్పం ప్రదర్శించడానికి కాదని..ప్రజలకు సేవ చేయడానికేనని గుర్తించడంలోనే అసలు గెలుపు సూత్రం దాగి ఉందన్న సూత్రాన్ని మనసా వచా నమ్మి అందివచ్చిన అవకాశంతో అద్భుతాలు సృష్టించి అసాధారణ దురంధరుడిగా మారి.. మేరునగధీరుడిగా ఎదిగి..సరికొత్త చరిత్ర సృష్టించి.. తాను సృష్టించిన చరిత్రను తానే తిరగరాసిన ఒకే ఒక్కడు నారా చంద్రబాబు నాయుడు.నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన 74ఏళ్ల చంద్రబాబు ముందు నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం రూపంలో అనేక సవాళ్లున్నాయి.అయితే అపార అనుభవం,వినూత్న ఆలోచనా విధానం మేలుకలయికతో ఆ సవాళ్లను చంద్రబాబు సమర్థవంతంగా ఎదుర్కోగలరన్నది ఆంధ్రుల అపారవిశ్వాసం అంటూ ఆయన పేర్కొన్నారు. తదుపరి మండల కన్వీనర్ " చేకూరి సుబ్బారావు " మాట్లాడుతూ అనితర సాధ్యం..సుదీర్ఘకాలం టీడీపీ అధినేతగా, ప్రతిపక్షనేతగా పార్టీని చెక్కు చెదరకుండా కాపాడిన చంద్రబాబు.. ముఖ్యమంత్రిగా ఉన్న అన్ని సమయాల్లోనూ తనకంటూ ఓ చరిత్ర సృష్టించుకున్నారంటూ ఆయన ప్రసంగిం చారు. అనంతరం తెదేపా సీనియర్ నాయకులు " గుమ్మ ఎల్లయ్య యాదవ్ " మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో కేవలం 23 స్థానాలకు పరిమితమైన టీడీపీ..ఈ ఎన్నికల్లో జనసేన,బీజేపీతో కలిసి కూటమిగా మారి క్లీన్‌స్వీప్ చేసింది.ఘోర ఓటమిని.. ఘన విజయంగా మార్చడం అందరికీ సాధ్యం కాదు.కానీ అది చేసి చూపిన నేత చంద్రబాబు మాత్రమే అంటూ ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమానికి తెదేపా నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## లింగాలలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం



### స.హ. చట్టం రక్షణ సమితి 2005 ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

### ప్రజలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసిన డాక్టర్లు

### అభినందించిన జిల్లా గ్రంధాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్

దేవరకొండ నీలగిరి వార్త

మారుమూల గిరిజన ప్రజలకు మెరుగైన విశేష సేవలు అందించాలన్న సంకల్పంతో ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన సమాచార హక్కు చట్టం రక్షణ సమితి - 2005, ఏగుర్ హాస్పిటల్స్ జడ్చర్ల వారిని నాగర్ కర్నూలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ అన్నారు. ఆదివారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి -2005 వారు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జడ్చర్ల ఏగూర్ హాస్పటల్ సారధ్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్, సొసైటీ న్యాయవాది గంగాపురం రాజేందర్ హాజరయ్యారు. ఈ శిబిరంలో పరిసర ప్రాంత ప్రజలకు అనేక రకాల పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో దాదాపుగా 300 మండల కేంద్ర పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రంధాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఇలాంటి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం గొప్ప విషయం అని ఇలాంటి శిబిరాన్ని పేద ప్రజల ఆరోగ్య రీత్యా ఆలోచించి ఏర్పాటు చేయడం అభినందనీయమని వారన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం ఎవరైనా మంచి ఆరోగ్యానికి మించిన సంపద లేదు అని వారన్నారు. సమాచార హక్కు చట్టం రక్షణ సమితి వారు ఆహ్వానించి ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నారని వారు అన్నారు. అనంతరం ఈ శిబిరాన్ని నిర్వహించిన రక్షణ సమితి సభ్యులను డాక్టర్లను శాలువాలతో సత్కరించి మెమొంటోళ్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి ఎం డి అజీమ్ కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి కోశాధికారి జి ఆనంద్ కార్యవర్గ సభ్యులు ప్రకాష్ శ్రీకాంత్ గుప్తా డాక్టర్ బాలు డాక్టర్ జిలాని డాక్టర్ హిదిరిస్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ ఎక్సైజ్ స్టేషన్లో 22న వాహనాల వేలం పాట

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ ద్విచక్ర వాహనాల తో పాటు ఫోర్ వీలర్స్ వాహనాలు వేలంపాట నిర్వహిస్తున్నట్లు దేవరకొండ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 22 ఉదయం 10 గంటలకు ఎక్సైజ్ కార్యాలయం వద్ద వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. అందుకు గాను టూ వీలర్ కు 10,000 , ఫోర్ వీలర్ కు 30,000 వేల రూపాయలు అదే రోజు ఉదయం 10 గంటలకు డిపాజిట్లు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఆయన తెలిపారు. ఎలాంటి వేలం పాటలో వాహనాలు ఖరీదు కొనుగోలు చేయని వ్యక్తులకు డిపాజిట్లు తిరిగి వాపస్ ఇవ్వబడును అని తెలిపారు.

## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర టివి ఎస్ టైర్స్ ఏజన్సీ ప్రారంభం



నీలగిరి వార్త, సూర్యాపేట:-

నాణ్యమైన సేవలను అందించి వినియోగదారుల మన్ననలను పొందాలని సూర్యాపేట పట్టణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోనాల రవీందర్,జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు లు తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని ఖమ్మం రోడ్డులో భారత్ పెట్రోలియం బంక్ పక్కన, జివిఆర్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర టైర్ల ఏజెన్సీ షాపును వారు ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారుల నమ్మకం పొందినప్పుడే ఏ వ్యాపారమైన వృద్ధి చెందుతుందన్నారు.ఈ అవకాశాన్ని పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. టీవీఎస్ కంపెనీ మేనేజర్ మెహతా సందీప్ కుమార్ మాట్లాడుతూ మీ వాహనాలకు అధిక కాలం తో పాటు మన్నికకు మా టీవీఎస్ టైర్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎన్నో ఏళ్లుగా టీవీఎస్ కంపెనీ ప్రజల మన్ననలు పొందుతుందనీ తెలిపారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సభ్యులు బండారు రాజా, సుధా బ్యాంకు డైరెక్టర్ కక్కిరేణి చంద్రశేఖర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు నరేంద్రుని విద్యాసాగర్ రావు, కొత్త మల్లికార్జున్, తప్పీ గాంధీ, గోపారపు రాజు, ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి అశోక్, అడ్వకేట్ నారాయణ పిచ్చిరెడ్డి, సూర్యాపేట టీవీఎస్ షోరూం డీలర్ కర్నాటి నాగేశ్వరరావు, గుడిపాటి రమేష్, వంగవీటి ప్రసాద్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ సహాయ కార్యదర్శి పేరూరి అశోక్ కుమార్, ఉపేందర్, నిర్వాహకులు వంగవీటి భరత్ కుమార్, భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో ఆంధ్రప్రదేశ్ సీఎం నారాచంద్రబాబు నాయుడు

### జన్మదిన వేడుకలసందర్భంగా అన్నదానం"



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 20

మునగాల:మండలపరిధిలోని ముకుందాపురం గ్రామం లో ఉన్న ఇందిరాఅనాధ వృద్ధాశ్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా. కోదాడ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్ ..సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ, సంయుక్త ఆధ్వర్యంలో ఆశ్రమంలో ఉన్న అనాధలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, మాఅబిమాననాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా ఇలా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలాసంతోషంగా ఉం దని చంద్రబాబునాయుడు నేతృత్వంలో అబివృద్ధి సంక్షేమం ఉద్యోగ ఉపాధిఅవకాశాలతో పాటు సామాజిక సేవలో,ముందు ఉన్నారని.ఇప్పటికే.ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారానా ఎంతో మంది పిల్లలకు ఉచిత విద్య వైద్యం అందిస్తున్నారని. సామాన్య మధ్యతరగతి ప్రజల కు. ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం అందిస్తూ.రాజకీయాల్లో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు అని. రాజకీయాలు అంటే.అదికార దర్పం కోసం కాకుండా సామాజిక సేవ లో ముందున్నారని వారిని ఆదర్శంగా తీసుకుని.ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని.భవిష్యత్ లో తెలుగు దేశం పార్టీ తెలంగాణ లో క్రియా శీలక పాత్ర పోషించే సమయం ఆసన్నమైందని. ప్రజలకు సుపరిపాలన తెలుగు దేశం తోనే సాధ్యమని. క్రమశిక్షణ కు మారు పేరు తెలుగు దేశం అని. ఇతర పార్టీల లలో ఉన్న తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తిరిగి సొంత గూటికి రావాలని. తెలంగాణ కు ముఖ ద్వారమైన కోదాడ నుంచే పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త క్రుషి చేయాలి అని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాదెండ్ల గోపాల్ రావు .కొండపావులూరి వెంకటేశ్వరరావు,అమరవరపు శ్రీమన్నారాయణ. బిజేపి నాయకులు జల్లా జనార్దన్ రావు. ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచపల్లి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## యేసు క్రీస్తు దీవెనలు అందరిపై ఉండాలి

### పాస్టర్ మామిడి శ్యాంసన్

నీలగిరి వార్త, సూర్యాపేట:-



ఏసుక్రీస్తు దీవెనలు ప్రజలందరిపై ఉండాలని పాస్టర్ మామిడి శాంసన్ అన్నారు. ఆదివారం సువెన్ ఫార్మా కంపెనీ సమీపంలో న్యూ లైఫ్ మినిస్ట్రీస్ చర్చిలో ఈస్టర్ పర్వదినం సందర్భంగా పాస్టర్ మామిడి శ్యాంసన్ మాట్లాడుతూ. యేసు క్రీస్తు శిలువ మరణాన్ని పొంది మానవాళి పాపాల్ని క్షమించడాని కే భూమిపై మళ్లీ అవతరించారని పేర్కొన్నారు. లోక కళ్యాణం కోసం ప్రభువైన యేసు మళ్లీ వచ్చిన రోజు ఇవాల్టి ఈస్టర్ పర్వదినమని అన్నారు. ప్రేమ,సహనం,శాంతిని పంచిన కరుణామయుడు క్రీస్తు అని, ఆయన ప్రేమస్వరూపుడని పేర్కొన్నారు. మానవుల పాప పరిహారార్థం భూలోకానికి దేవ దేవుడు వచ్చి లోక కళ్యాణార్థం గా పాపము లేని ఏకైక సత్యదేవుడైన ఏసుక్రీస్తు మాత్రమే చనిపోయి తిరిగి లేచినారు అని అన్నారు. అంతిమంగా భగవంతుడు ఒక్కడేనని, ఒకరిపట్ల ఒకరు ప్రేమతో, దయాగుణం తో వ్యవహరించాలని అన్నారు. అనంతరం కోలాటాల తో 40 మంది విద్యార్థినిలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్త క్రైస్తవ సోదరులకు ఆయన ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ అమ్మ, రంజిత్, రజిత, పౌల్, రాజు, యేసు పాదం, విజయ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నా భూతో నా భవిష్యత్తు పద్ధతిలో బ్రహ్మాండంగా సభ ఏర్పాట్లు

- 1500 వందల ఎకరాలు 10 లక్షల జనాభా
- 150 ఎకరాల్లో సభ ప్రాంగణం
- ఊరు ఊరురా.. కదిలి రండి రజతోత్సవ సభను విజయవంతం చేయండి
- సన్న బియ్యం కంటే దొడ్డు బియ్యమే మేలు
- బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

కరెక్ట్‌గా ఇదే రోజు వచ్చే ఆదివారం ఈ సభ అంత జనమయం అవుతుంది .ఇంత పెద్ద స్థలంలో మీటింగ్ ప్రాంగణం మరియు పార్కింగ్ ప్లేస్ లు ఏర్పాటు చేయడం కేవలం కేసీఆర్ తొటే సాధ్యం అవుతుంది నా భూతో నా భవిష్యత్తు అనే పద్ధతిలో అన్ని ఏర్పాట్లు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి.సభను విజయవంతం చేయాలని ప్రజలు చాలా ఆసక్తితో కె సి ఆర్ ఎప్పుడెప్పుడు మాట్లాడుతాడ అని ఎదురుచూస్తున్నారు. సభకు అన్ని పర్మిషన్లు ఉన్న బిఆర్ఎస్‌కు పెరుగుతున్న ఆదరణ చూడలేక రాష్ట్రంలో ఏదో ఒకచోట బిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ నాయకులు వేధింపులకు గురి చేస్తున్నారని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదివారం రోజున మునుగోడు కార్యకర్తలతో కలిసి ఎల్కతుర్తి ఎక్స్ రోడ్ లో జరుగుతున్న పనులను పరిశీలన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 25వ వార్షిక వేడుకలు కనివిని ఎరుగని



రీతిలో మరో బాహుబలి తరహాలో జరగబోతుందని ఈ సభకు స్వచ్ఛందంగా రావడానికి ఎప్పుడెప్పుడా అంటూ గ్రామాల్లో ప్రజలు ఎదురు చూస్తున్నారు అని అన్నారు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రజతోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చకచగా జరుగుతున్నాయని తెలిపారు రేవంత్ రెడ్డి సర్కార్ పై ప్రజలు తిరగబడే రోజులు రాబోతున్నాయని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి చెత్తలో పడేసుకున్నట్టుగా జనాలు భావిస్తున్నారని అన్నారు కాంగ్రెస్ సర్కార్ ఆరు గ్యారెంటీలతో జనాలను గారేడు చేస్తూ అయోమయానికి గురి చేస్తున్నారని ఇచ్చిన హామీ ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు సన్న బియ్యం అంటూ డబ్బా కొట్టుకుంటున్న రేవంత్ రెడ్డి సర్కార్ సన్న బియ్యం కంటే దొడ్డు బియ్యమే నయమనీ గ్రామాల్లో ఉండే ప్రజలు అంటున్నారని అన్నారు 40శాతము నూకలు 60 శాతము బియ్యముంటే ఎలా సన్నబియ్యం అవుతాయని అన్నారు రైస్ మిల్లర్లతో కుమ్మక్కై నూకల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని అన్నారు దొడ్డు బియ్యంలో ఇంత బెల్లం చక్కెర వేసుకుంటే పాయసం అన్నం మంచిగా ఉండేదని ఈ సన్న





బియ్యం అంతా నూకలు ముద్ద అన్నంగా అవుతుందని అన్నారు ఇదే రోజు భూపాలపల్లి జిల్లా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి వోడితల సతీష్ కుమార్ తో కలిసి వేదిక ఏర్పాట్లను రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే ప్రజల కోసం కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయేది కెసిఆర్ సర్కారేనని ప్రజలంతా కెసిఆర్ ప్రభుత్వమే బాగుండేదని మళ్లీ కేసిఆర్ వస్తేనే సస్యశ్యామలవుతుందని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మునుగోడు భూపాలపల్లి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అంబేద్కర్ చిత్రపటాల పంపిణీకి హాజరైన ఎస్సై

### తెలంగాణ రాష్ట్రంలోని అంబేద్కర్ చిత్రపటాలు పంపిణీ కార్యక్రమం మొదటి గ్రామం కలకోవ

### కలకోవ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు

మునగాల: ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 20

మునగాల:మండలపరిధిలోని కలకోవగ్రామంలో అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఆదివారంగ్రామంలో చిత్రపటాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కలకోవ గ్రామ వాసి అయినా చిర్రా గోపరాజు ఎస్సై (హైదరాబాద్) మాదాపూర్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై గోపరాజు చేతిలోనే కదా అంబేద్కర్ చిత్రపటాలను ఇంటింటికీ పంపిణీ చేయడం జరిగింది, ఈసందర్భంగా వారుమాట్లాడుతూ,ప్రతిఒక్కరు గ్రామంలో చైతన్యవంతమై ఉన్నత చదువులు చదివిఉద్యోగాలు సాధించాలని, లక్ష్యంతో చదువుకోవాలని,యువత ఇంటర్మీడియట్, డిగ్రీ, మధ్యలోనే చదువులను ముగించడం వలన యువత పెడదారి పట్టే మార్గం ఉన్నదని, ప్రతి ఒక్కరు కూడా చదువుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని,కోరారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయులువారు రాసినటువంటి రాజ్యాంగ పాలలను ఆదర్శంగా తీసుకొని నేటి యువతకు మీరంతాఆదర్శం కావాలని ప్రతిఒక్కరుఉన్నత చదువులుచదివిఉన్నత ఉద్యోగాలనుసంపాదించాలని ఈసందర్భంగాకోరారు, ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు, మాజీ సర్పంచ్ సిర్ర శ్రీనివాస్,మాజీఉపసర్పంచ్ పాతకోట్ల బాలయ్య,బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు మాతంగి







ఏసుబాబు,స్వేరో మండల అధ్యక్షులు గద్దల మోహన్ కుమార్, కుడుముల వెంకటేశ్వర్లు,పాతకోట్ల లింగయ్య,మునగలేటి తిరపయ్య, కుడుముల బిక్షం,మునగలేటి శ్రావణ్, కుడుముల రాంబాబు, మునగలేటి వీరబాబు,మునగలేటి విగ్నేష్, మునగలేటి వెంకటేష్,కుంబజడ వీరస్వామి,బచ్చలకూరి సత్యం, పాతకోట్ల సురేష్, మునలేటి వీరయ్య, గద్దల నాగయ్య, బచ్చలకూరి రాజేష్,ఉప్పరి వంశీ, గద్దల ఋషి,ఉప్పరి భరత్, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పేదలకు వరం

### మిట్టగనుపుల రమేష్ ఇంట్లో సన్న బియ్యంతో సహపంక్తి భోజనం చేసిన కాంగ్రెస్ పార్టీనాయకులు

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 20

మునగాల: తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పేదలకు వరమని మండల పార్టీ ఉపాధ్యక్షుడు కాలే సామేలు అన్నారు.మండలపరిధిలోని కృష్ణ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మిట్టగనుపుల రమేష్ తన రేషన్‌కార్డు ద్వారా 24 కిలోల సన్నబియ్యం వచ్చాయి. ఇన్ని రోజులుగా దొడ్డు బియ్యం వస్తుండగా.. అవి తినలేక పేద ప్రజలు అమ్ముకున్నారని.. ఇప్పుడు సన్న బియ్యం రావడం పట్ల ఆనందం వ్యక్తం చేసి తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఊరందిరినీ పిలిచి సహపంక్తి భోజనం పెట్టారు. దీంతో ఆ ఊరి ప్రజలు కూడా సన్న బియ్యంతో వండిన భోజనాన్ని కడుపారా తిన్నారు. దింతో రమేష్ ఇంట్లో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి మండల పార్టీ ఉపాధ్యక్షుడు కాలే సామేలు



ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు సహపంక్తి భోజనాలు చేశారు.ఈ సందర్భంగా సామేలు మాట్లాడుతూ సన్న బియ్యంతో పేదల కడుపు నింపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి, తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు బేతం రామిరెడ్డి,మాజీ సర్పంచ్ లింగారెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఉప్పుల యుగేందర్ రెడ్డి, ఏనుగుల నాగేశ్వరరావు, సారెడ్డి అంజిరెడ్డి, లింగయ్య, రామచంద్రు,దస్తగిరి, పాషా, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్నది గులాబీ జెండానే

### -ఉద్యమ స్ఫూర్తితో ఓరుగల్లుకు దండై కదులుదాం

### -భారీ బహిరంగ సభను విజయవంతంచేద్దాం

### -మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 20

మునగాల:మునగాలమండల కేంద్రంలో పోయింది అధికారం మాత్రమే.తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్నది గులాబీ జెండానే అని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్, ఆదివారం అన్నారు. మునగాల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తొగర్ రమేష్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతంకోసం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ముఖ్య అతిధిలుగా కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతూ,ఈ నెల 27న వరంగల్ లో జరిగే సభకు మునగాల మండలం నుండి గులాబీ దండు వేలాదిగా కదం తొక్కాలని వారు పిలిపునిచ్చారు. ఈ సభకు హజరయ్యే పార్టీ శ్రేణులను చూసి కాంగ్రెసొల్లా గుండెల్లో రైళ్లు పరుగేత్తాలిఅని ఆయనఅన్నారు,వచ్చేఅసెంబ్లీ ఎన్నికల్లో వచ్చె అసెంబ్లీఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీవిజయం సాధించడం ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేశారు.ఉద్యమ స్ఫూర్తితో ఓరుగల్లుకు దండై కదులుదాం.భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం అని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో మునగాల గ్రామ





అధ్యక్షుడు ఉడుం కృష్ణ,సుంకరి అజయ్ కుమార్, సీతారాములు, రామ్ రెడ్డి, నర్రా వెంక రెడ్డి, ఎల్పి రామయ్య, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, మండలా అనుబంధ సంఘాల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామస్థాయి నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజువేడుకలు




మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 20

మునగాల: మండలతెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్ణాంధ్ర రథసారధి అమరావతి రూపశిల్పి విజనరి లీడర్ స్ఫూర్తి ప్రదాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు 75వ జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి, ఈకార్యక్రమంలో నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ శ్రీ ఓరుగంటి ప్రభాకర్ జిల్లాపార్టీ మాజీ కార్యదర్శి కృష్ణారెడ్డి, రాష్ట్ర ఎస్ఎస్సి కార్యవర్గసభ్యులు శ్రీమన్నారాయణ, పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్ష కార్యదర్శులు నాదెండ్ల గోపాల్ రావు, పూర్ణ శంకర్, వసంత కుమార్, తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా మండలంలోని ముకుందాపురం లోగల వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా అలాంటి గొప్ప నాయకుడు అడుగుజాడల్లో నడవడం ఆ మా అదృష్టంగా భావిస్తున్నామని ఆ పార్టీ సేవలో ఆయన చూపిన మార్గంలో పైన ఇస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని ఇలాంటి జన్మదినోత్సవాలు చంద్రబాబు గారు మరెన్నో జరుపుకోవాలని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలియజేశారు.

## ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్



నీలగిరి వార్త, సూర్యాపేట:-

ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్ అన్నారు. శ్రీధరీయం ఆయుర్వేద నేత్ర మరియు పంచకర్మ చికిత్స కేంద్రం వారి సహకారంతో గండూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ 45 వ వార్డులో గండూరి రామస్వామి వాటర్ ప్లాంట్ వద్ద ఆదివారం నాడు నిర్వహించిన ఉచిత కంటి మరియు ఇతర ఆరోగ్య సమస్యల ఆరోగ్య శిబిరాన్ని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు గండూరి క్రపాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శ్రీధరీయం ఆయుర్వేద నేత్ర మరియు పంచకర్మ కేంద్రం వారు ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయుర్వేద వైద్యం దీర్ఘకాలిక ప్రయోజనం కలిగిస్తుందని, పూర్వకాలంలో ఆయుర్వేద చికిత్స మాత్రమే అందుబాటులో వుండేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు వ 45 వ వార్డులో ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం గండూరి క్రపాకర్ ఎంతగానో ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యుల వివరాలు, వారి ఆరోగ్య పరిస్థితి పై పూర్తి వివరాలు సేకరించి, వారికి కావలసిన సహాయం అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కక్కిరేణి చంద్రశేఖర్, సవరాల సత్యనారాయణ, భోనగిరి భాస్కర్, నూకల వెంకటరెడ్డి, దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, ఉప్పల రాజేంద్రప్రసాద్, గుండా లక్ష్మయ్య, బెలిదె శ్రీనివాసులు,బెజగం ఫణి, మురారిశెట్టి జోగయ్య, మలిగిరెడ్డి కృష్ణా రెడ్డి, చల్లా రామచంద్రయ్య, శ్రీధరీయం బ్రాంచ్ మేనేజర్ పవన్ కుమార్, వైద్యులు కృష్ణ దాస్, కుక్కడపు భిక్షం, సందీప్, అనిల్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు స్వర్గీయ కొమర గౌని శంకర్ గౌడ్ దశదినకర్మ శ్రద్ధాంజలి

### పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

శేరిలింగంపల్లి ప్రముఖ బిసి నాయకులు ఆరాధ్యులు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కీర్తిశేషులు స్వర్గీయ కొమరగౌని శంకర్ గౌడ్ దశ దిన శ్రాద్ధాంజలి కార్యక్రమం శేరిలింగంపల్లి ఆయన సొంత నివాసగృహం.. భవన ప్రాంగణం ఖాజా గూడలో చాలా ఘనంగా శ్రద్ధాంజలి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. పార్టీలకతీతంగా కాంగ్రెస్ బిజెపి బి ఆర్ ఎస్ కమ్యూనిస్టు బి ఎస్ పి మిగతా అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు హాజరై పూలతో శ్రద్ధాం జలి ఘటించడం జరిగింది. శంకర్ అన్న సహచరుడైన రాములు నాయక్ కపిల్, ఉద్యమకారులు ఎంతోమంది హాజరై శ్రద్ధాంజలి ఘటించడం విశేషం. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ అభిమాన గణం మిత్రులు పాల్గొని శంకరన్న చిత్రపటానికి పూలతో శ్రద్ధాంజలి ఘటించి జ్ఞాపకం చేసుకున్నారు. శంకరన్న ప్రథమ ద్వితీయ పుత్రులైన వెంకటేష్ గౌడ్ సురేష్ గౌడ్ తృతీయ పుత్రులు గణేష్ నాల్గవ పుత్ర రత్నం శ్రీనివాస్ గౌడ్ ని కలిసి మర్యాద పూర్వకంగా ఓదార్పుగా పలకరించి 100 సంవత్సరాలు బ్రతకాల్సిన అన్నను భగవంతుడు తొందరగా తీసుకొని పోయాడని జ్ఞాపకం చేసుకున్నారు. నలుగురు పుత్రులు చిన్న పెద్ద పేద ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తూ మర్యాదగా పలకరిస్తూ వారి తండ్రిగారి తో పనిచేసిన ప్రతి ఒక్కరికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ ఇతర జిల్లాల నుండి చుట్టుప్రక్కల గ్రామాల నుండి వచ్చిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా టిఆర్ఎస్ ఉద్యమ నాయకులు అన్ని పార్టీల కార్పొరేటర్లు ఎమ్మెల్యేలు ప్రతి ఒక్కరు ఈ శ్రద్ధాంజలి కార్యక్రమంలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. బేరి రామచంద్ర యాదవ్ విలేకరుల తో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఉద్దేశించి శంకరన్న గొప్ప అమర వీరుడని కుస్తీ పోటీల్లో రాష్ట్రంలో ప్రథముడిగా నిలిచిన సందర్భంగా రాష్ట్ర కేసరి పైల్వాన్ అని అని ప్రజల్లో చిరస్థాయిగా నిలిచాడని ఆ మహనీయుని జ్ఞాపకం చేసుకోవడం మన కనీస ధర్మమని అని ఎమ్మెల్యే పోటీ చేయడమే కాకుండా పేదలకు ఎంతో మందికి సహాయం కూడా చేయడం జరిగిందని ఆయన ద్వారా ఎంతోమంది లబ్ధి పొందడం జరిగిందని రామచందర్ యాదవ్ పేర్కొన్నారు. ఆర్కే సాయన్న ముదిరాజ్ జ్ఞాపకం చేసుకుంటూ పేద స్త్రీలకు 30 సంవత్సరాల క్రితమే ముఖ్యంగా తండ్రి చనిపోయిన పిల్లలకు సీనియర్ సిటిజన్స్ స్త్రీలకు పెన్షన్ రూపంలో డబ్బులు ప్రతినెలా సహాయం చేయడం జరిగింది కొమరగౌని ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేదలకు అనాధలకు సహాయం చేయడం గొప్ప విషయం. మంచివారికి గుండెల్లో పెట్టుకొని చెడు చేసే వారిని ఆయన దగ్గరికి కూడారానిచ్చే వారు కాదు. ఆయన తత్వంఆయనే ఆయన ఇష్టపూర్వకంగానే బ్రతికారు. శంకరన్న అందరి గుండెల్లో ఉండిపోతారని సాయన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల ముఖ్య నాయకులు అభిమానులు శంకరన్న మిత్రులు బంధువులు మహిళా మణులు యువత అందరూ పాల్గొనడం శంకరన్న బ్రతికే ఉన్నాడా అని ఆ రకమైన జ్ఞాపకం.. భ్రమ.. బ్రతికి ఉన్నట్టే భ్రమ.. ఘనంగా శ్రద్ధాంజలి కార్యక్రమం కొనసాగింది. బేరి రామచంద్ర యాదవ్ ముఖ్య నాయకులు పెద్ద శ్రీశైలం యాదవ్, మహేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్ , రాములు నాయక్ శ్రీనివాస్ రెడ్డి శ్రీశైలం సుధాకర్ నవీన్ ఈశ్వర్ గౌడ్ ఆర్కే సాయన్న అందెల కుమార్ యాదవ్, మల్లయ్య, రాంబాబు నాయక్, శ్రీను నాయక్, కుటుంబ సభ్యులు అభిమానులు మిత్రులు బంధువులు పెద్దలు మహిళలు యువత అంత పాల్గొని అన్న శంకరన్నకు దశదిన శ్రద్ధాంజలి ఘటించారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన బండి రమేష్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

యలమంచి ఉదయ్ కిరణ్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కిరణ్ ఆధ్వర్యంలో మియాపూర్ ప్రధాన రహదారిలో చలివేంద్రం కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు యువత ముందుకు రావడం అభినందనీయమన్నారు భవిష్యత్తులో ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించాలని ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.

## కొమరగౌని శంకర్ గౌడ్ దశదిన కార్యక్రమానికి హాజరైన బండి రమేష్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకుడు కొమరగౌని శంకర్ గౌడ్ దశదిన కార్యక్రమం కాజాగూడలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన రాజకీయంగా చేసిన సేవలను కొనియాడారు.

## సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉచిత పాఠశాల శిక్షణ కేంద్రం ప్రారంభం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

ఈ కార్యక్రమంలో టిపిఎస్కే గౌరవ అధ్యక్షులు జి రాములు మాట్లాడుతూ ఈనాడు విద్యార్థులు ప్రమాదకరమైన వాతావరణంలో పెరుగుతున్నారు పిల్లలకు మానవ విలువలతో పాటు మంచి అభ్యుదయ గీతాలు నేర్పించాలి తెలిపారు టీపీఎస్కే అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిల్లలను భావిభారత పౌరులుగా మంచి గాయకులుగా ఆణిముత్యం లాంటి కళాకారులుగా ఫీచర్ ఆర్టిస్టులుగా తయారు చేస్తామని తెలిపారు స్వర శ్రీ డాక్టర్ కొండలరావు మాట్లాడుతూ పిల్లలకు చక్కటి వేదిక కల్పించినటువంటి టిపిఎస్కే అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మరియు జి రాములుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఇలాంటి శిక్షణ శిబిరాలు పిల్లల మనోవికాసానికి ఎంతో దోహదపడతాయని కొండలరావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మ్యూజిక్ టీచర్ ఆరూరి వినయ్ కుమార్ రాధిక చక్రపాణి విజయ్ ప్రముఖ సింగర్లు పాల్గొన్నారు.

## ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రశాంత్ గౌడ్: ఫ్యాక్ట్ వైస్ చైర్మన్




నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

బ్రదర్శ్రీనివాసా చారి మరియు సిస్టర్. హెప్సిబా చారి ద్వారా దేవునికి మహిమకరంగా జరిగింది. ఎల్లారెడ్డి చుట్టుపక్కల గ్రామాల నుండి అనేక మందితో ఏద వర్షిప్ సెంటర్నిండిపోయింది. దైవ సేవకుల ద్వారా దేవుడు ఆరాధనకు వచ్చిన వారందరితో యేసు క్రీస్తు ప్రభువు కల్వరి సిలువ మరణం నుండి ఈస్టర్ దినమున మరణమును జయించి పునరుద్దానుడై తిరిగి లేచి తన పునరుద్దాన శక్తి చేత ప్రజలందరినీ దీవించి ఆశీర్వదిస్తాడు అని వాక్యము ద్వారా మాట్లాడారు. ఈరోజు ఆరాధనకు వచ్చిన వారందరూ దేవుని ద్వారా దీవించబడి వెళ్లారు మన ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవనీయులైన మదన్మోహన్ రావు సూచన మేరకు ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ ఏద మినిస్ట్రీస్ ఏద వర్షిప్ సెంటర్ ఎల్లారెడ్డి నందు దైవ సేవకులైనటువంటి బ్రదర్. శ్రీనివాసా చారి. మరియు సిస్టర్ హెప్సిబా చారి ద్వారా జరిగిన ఈస్టర్ ఆరాధన ( ఈస్టర్ పండుగ)కు వచ్చి సంఘమంతటికి ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటుగా ఇతర కాంగ్రెస్ నాయకులు కూడా పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా శ్రీ బావిగి భద్రేశ్వర రథోత్సవం

- తరలి వచ్చిన వేలాది మంది ప్రజలు
- పూజలు నిర్వహించిన ప్రభుత్వ చీఫ్ విప్, ఎంపి, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, నేతలు





తాండూరు /ఏప్రిల్ 20 :

తాండూరులో శ్రీ బావిగి భద్రేశ్వర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. తాండూరు పట్టణం లోని శ్రీ బావిగి భద్రేశ్వర స్వామి జాతర మహోత్సవం లో భాగంగా శనివారం రాత్రి రథోత్సవం (తేరు) కార్యక్రమం కన్నుల పండుగగా కొనసాగింది. జాతరలో వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భద్రేశ్వరుడు రథోత్సవం కార్యక్రమం లో భాగంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఆర్య వైశ్య సంఘ0 కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వసుజాత, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి , రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభ ప్రద్ పటేల్ పాల్గొని భద్రేశ్వరునికి హారతి ఇచ్చి పూజా కార్యక్రమం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవం కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో భద్రశ్వర చౌక్ భక్తులతో కిట కిటలడింది. పోలీస్ బందోబస్త్ మధ్య వేడుకలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, దేవాలయ రెనవేషన్ కమిటి చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, ఈఓ శేఖర్ గౌడ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం,బిజెపి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్, బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం, గాజుల శాంతి కుమార్,బాలేశం గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్,బంటారం భద్రేశ్వర్,అధికారులు యువకులు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ సంతలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నీలగిరి వార్త.... కోదాడ, సూర్యాపేట జిల్లా...

రైతులు చెమటోడ్చి పండించిన అన్ని పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ వంగవీటి. రామారావు, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ ఏపూరి. తిరుపతమ్మ, కోదాడ పీ.ఏ.సీ.ఎస్. ఛైర్మన్ ఓరుగంటి. శ్రీనివాస్ లు ఈ సందర్భంగా ఆదివారం కోదాడ సంత లో జరిగిన కార్యక్రమంలో వక్తలు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.. రైతులు ను కొనుగోలు కేంద్రం వద్ద ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని చెప్పారు. ఇట్టి కార్యక్రమం లో వైస్ ఛైర్మన్ బుడిగం. నరేష్ మరియు రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

## రాజన్న ఆలయ పునర్నిర్మాణంలో దర్గాకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలి




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బిజెపి నాయకులు, మాజీ కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ కమిటీ చైర్మన్ కు దర్గాకు ప్రత్యేక స్థలం కేటాయింపు పై బిజెపి నాయకులు మాజీ కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు మీడియా ద్వారా విన్నవించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాదాపుగా 400 కోట్ల రూపాయలతో దక్షిణ కాశీగా పిలవబడే శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయం వేములవాడ దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికి సిద్ధపడింది ఇట్టి అభివృద్ధిలో భాగంగా దేవాలయం అంతర్ ప్రాంగణంలో కొన్ని కట్టడాలను తొలగించి దేవాలయ ప్రాంగణ విస్తరణ అనంతరం తిరిగి పున ప్రతిష్ట చేయడానికి సిద్ధపడినట్లు ప్రభుత్వ పెద్దలు మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. వేములవాడ దేవాలయం మహా పుణ్యక్షేత్రమైనది స్థల పురాణం శాసనాల ప్రకారం వేద పండితులు నియమి నిష్ఠలతో యజ్ఞ హోమాలతో వేదమంత్రోచరణతో దేవాలయాన్ని చాలక్యుల కాలంలో దేవాలయం నిర్మించి స్వామి వారి ప్రాణ ప్రతిష్ట చేయడం జరిగింది ఇంతటి వైభవోపేతమైన దేవాలయానికి నిత్యం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు. రానురాను స్వామివారిని నమ్మకంతో లక్షలాదిమంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉన్నందున దేవాలయ విస్తీర్ణం పెంచుతున్నప్పుడు ఆ దేవాలయంలో అంతర్ ప్రకారాలను కొన్ని నిర్మాణాలను తొలగిస్తున్నప్పుడు ఒక దురుద్దేశంతో కోట్లాదిమంది హిందువులు పూజించే ఆ పరమశివునికి ప్రతిరూపమైన లింగాన్ని అపవిత్రం చేసిన వ్యక్తి యొక్క దర్గాను కూడా విస్తీర్ణంలో భాగంగా తొలగించి తిరిగి దేవాలయ విస్తరణ అనంతరం నిర్మించుకోమని లేదా ఆలయం బయట రెండు మూడు గంటల స్థలం కేటాయించి ఆ దర్గా నిర్వహణ జరుపుకోమని ఆ దర్గా నిర్వహణ చేసుకునే కుటుంబానికి సూచన చేయవలసిందిగా మనవి చేస్తూ ఎందుకంటే ఆ దర్గాలో ఉన్న సమాధి వద్ద చాలా సందర్భాల్లో మాంసాహారం నైవేద్యం సమర్పించే ఆచారం ఉంది కనుక దానివల్ల దేవాలయ పవిత్రత దెబ్బతింటుంది కనుక దీనిపై ప్రభుత్వం వెంటనే ఆలోచించి అందరి పక్షాన ఒకే రకమైన వ్యవహారం చేయాలని దేవాలయ అభివృద్ధికి నిర్మోహమాటంగా సహకరించే కోట్లాది హిందువుల మనోభావాలను గౌరవించాలని కేవలం దేవాలయం పట్ల వివక్షత చూపకుండా అభివృద్ధిలో భాగంగా దర్గాను కూడా తరలించి దేవాలయం మరింత విస్తరణ చేసి హిందువుల మనోభావాలను గౌరవించాలని మనవి చేస్తూ మీడియా ద్వారా ఈ ప్రభుత్వానికి మనవి చేస్తున్నాము అన్నారు.

## రాజన్న సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దంపతులు





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దంపతులు పెళ్ళి రోజు పురస్కరించుకొని ఆదివారం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు స్వస్తితో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు వేద పండితులు వేధో ఆశీర్వచనాలు అందజేశారు. ఇక్కడ ఆలయ సహాయ కార్యనిర్వహణ అధికారి బ్రహ్మాన్న గారి శ్రీనివాస్ ప్రభుత్వ విప్ దంపతులకు శ్రేష వస్త్రం కప్పి ప్రసాదం అందచేశారు ఇచ్చుట ఆలయ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలు లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించండి

### అంగన్వాడీ టీచర్స్ ఆయాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నండూరి కరుణకుమారి

### రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచరుకు 2 లక్షలు ఆయాకు ఒక లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ని గుమ్మి పుల్లయ్య భవన్లో అంగన్వాడీ టీచర్స్ ఆయాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నండూరి కరుణకుమారి ఆధ్వర్యంలో అంగన్వాడీల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఐసిడిఎస్ 50 సంవత్సరాలుగా సేవలంది స్తోందని గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు పోషకాహారం విద్యను అందిస్తున్నారని కానీ వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదని గత ప్రభుత్వ హయాంలో 22 రోజులు సమ్మె చేస్తే చర్చలకు పిలిచి వేతనాలు పెంచుతామన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిపి స్టోలో చెప్పిన విదంగా 18 వేల రూపాయలు వేతనం అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచరుకు 2 లక్షలు ఆయాకు ఒక లక్ష ఇవ్వాలని కానీ ఇప్పటి వరకు రిటైర్ ఐన వారికి ఎలాంటి బెనిఫిట్స్ అందించలేదని అన్నారు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని అద్దె భవనాలు కాకుండా ప్రభుత్వం భవనాలు నిర్మించాలని వేసవి సెలవులు ఇవ్వాల ని సమ్మె కాలం డబ్బులు వేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి చొప్పరి. అంజలి అధ్య క్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి. రాములు కొమిరె. మంజుల అన సూర్య అల్లే. కవిత సుంకపాక పుష్ప ఆయేషా నశ్రీన్ మం డల ప్రధాన కార్యదర్శి ఏ. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ ఆది శీనివాస్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



### కనికరపు రాకేష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

రాజన్న ఆలయంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శీనివాస్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది వేములవాడ మార్కెట్ కమిటీ తరపున తరపున కనికరపు రాకేష్ ప్రభుత్వ విప్ శ్రీనివాస్ ఆది దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ రాజన్నను వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈఎంఐలు కట్టలేదని ఫైనాన్స్ వేధింపులు.. పోలీసులకు ఫిర్యాదు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
జిల్లాలో ఫైనాన్స్ కంపెనీల వేధింపులు ఆగడం లేదు. ఎక్కడో ఒక చోట బాధితులను బెదిరిస్తూ వేధింపులకు గురిచేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి.తాజాగా కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన ఇద్దరు బాధితులను ఫైనాన్స్ కంపెనీ సిబ్బంది బెదిరించిన ఘటన వెలుగులోకి వచ్చింది.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మద్దికుంట స్వామి, పోచయ్య అన్నదమ్ములు. 2023 ఆక్టోబర్ నెలలో ఇంటిపై ఒక్కొక్కరు 3 లక్షల చొప్పున పట్టణంలోని ఓ ఫైనాన్స్ కంపెనీ లో రుణం తీసుకున్నారు. ప్రతినెలా ఈఎంఐ చెల్లిస్తూ వచ్చారు. 3 నెలలుగా ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం కారణంగా ఈఎంఐ కట్టలేకపోయారు.దీంతో కంపెనీ సిబ్బంది తరచుగా బాధితుల ఇంటికి, పనిచేస్తున్న చోటికి వెళ్లి ఇబ్బందులకు గురిచేశారు. మరియు అసభ్యకర పదజాలాన్ని వాడుతూ ఇంట్లో వాళ్లని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రెండు రోజుల క్రితం ఇంటికి తాళం వేస్తామని బెదిరించారు. బాధితులు పోలీసులను ఆశ్రయించారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

# ఆత్మహత్యకు ప్రయత్నించిన ఒక మహిళ

- తక్షణమే స్పందించి, సాహసోపేతంగా రక్షించిన పిట్లం పోలీస్ స్టేషన్ బ్లూ కోర్ట్ సిబ్బంది.
- సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లా పిట్లం పోలీస్ స్టేషన్ పరిధిలో పిట్లంలో ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకున్న సంఘటనలో, బ్లూ కోర్ట్ డ్యూటీ పోలీసులు తమ ధైర్యంతో ఒక ప్రాణాన్ని కాపాడుతూ ఆదర్శంగా నిలిచారు.పిట్లం గ్రామానికి చెందిన గుణిజి సునీత కుటుంబ కలహాల కారణంగా తీవ్ర మనోవేదనకు లోనై, గ్రామ శివాలయం సమీపంలోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేశారు. ఈ దృశ్యాన్ని గమనించిన స్థానికులు వెంటనే 100 నెంబర్‌కు సమాచారం అందించారు.సూచన అందిన వెంటనే స్పందించిన బ్లూ కోర్ట్ సిబ్బంది, జి. రవిచంద్ర కానిస్టేబుల్ మరియు హెూంగార్డు మారుతి తక్షణమే ఘటన స్థలానికి చేరుకొని, తమ ప్రాణాలను లెక్కచేయకుండా చెరువులోకి దూకి బాధితురాలిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అనంతరం ఆమెను సమీపంలోని ఆసుపత్రికి తరలించి అత్యవసర వైద్యం అందేలా చేశారు.ఈ సాహసోపేతమైన చర్యను జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ప్రశంసించి, స్పందించిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ప్రజల రక్షణ కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్న పోలీసు సిబ్బంది, తమ సేవా ధ్యేయాన్ని ఈ సంఘటనలో మరోసారి నిరూపించారని ఎస్పీ తెలిపారు.

# అవినీతి ఆరోపణలపై తరిగొప్పుల పోలీస్ స్టేషన్

## హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ సస్పెండ్ చేసిన సీపీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
తరిగొప్పుల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ జి. బాలాజీ, కానిస్టేబుల్ ఎన్. రాజు ఓ కేసు విషయంలో నిందితుడికి సహకారం అందించేందుకు గాను నిందితుడి నుండి డబ్బులు డిమాండ్ చేసినట్లుగా వచ్చిన ఆరోపణలపై పోలీస్ అధికారి చేపట్టిన విచారణలో ఆరోపణలు రుజువు కావడంతో సదరు హెడ్ కానిస్టేబుల్ జి. బాలాజీ, కానిస్టేబుల్ ఎన్. రాజులను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదివారం ఉత్తర్వులు జారిచేశారు.

# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి ఏప్రిల్ 20:
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆదివారం తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 28 ఏళ్లకే మంత్రిగా, తొమ్మిది సంవత్సరాల తొమ్మిది నెలలు ముఖ్యమంత్రిగా, 13 సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా ప్రజలకు సేవలు అందించారన్నారు. హైదరాబాదును అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే కాకుండా తెలంగాణ రాష్ట్రానికి 60 శాతం పైగా ఆదాయం వచ్చేలా కృషి చేశారన్నారు. అంతర్జాతీయ కంపెనీలను హైదరాబాద కు తీసుకురావడంలో కీలకపాత్రను పోషించారన్నారు. ఎంతో ఓర్పుతో నేర్పుతో ఉండే చంద్రబాబు నాయుడు ఎంతోమందికి ఆదర్శమని అన్నారు. రానున్న రోజుల్లో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలంగాణలోనూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తీరప్పు సీనియర్ నాయకులు కారు నరసన్న, శ్యామ్ తివారి, అయ్యోరి నాగరాజు, ములకలపల్లి నాగేశ్వరరావు, పుచ్చకాయల సత్యనారాయణ, చిలిమల బాబు, కంది రవి, దేశవత్ శ్రీహరి, భాస్కరరావు, మట్టల రత్నాకర్, దాసరి గోపాలకృష్ణ, గొగ్గెల రాజేష్ పాల్గొన్నారు.

# భిక్కనూరులో భూ కుంభకోణం వెలుగు

## ఫోర్జరీ సంతకాలతో అక్రమ రిజిస్ట్రేషన్లు - స్థానికుల ఆగ్రహం



భిక్కనూరు ఏప్రిల్ 20 (నీలగిరి వార్త)
కామారెడ్డి జిల్లా భిక్కనూరు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసి, అసెస్మెంట్ నెంబర్లను సృష్టించి భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంలో దోమకొండ మండల కేంద్రంలోని ఓ దస్తావేజులేఖరి ప్రధాన పాత్రధారిగా ఉన్నాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రత్యేకంగా, భిక్కనూరులో ఇంటి నెంబర్ 3-89/2/%ూా% పేరిట అసెస్మెంట్ నెంబర్ 883ను అప్రకారంగా సృష్టించి, డాక్యుమెంట్ నెంబర్ 312/2024 కింద 497.77 గజాలు, డాక్యుమెంట్ నెంబర్ 311/2024 కింద 470.30 గజాల స్థలాన్ని జనవరి 22, 2024న రిజిస్ట్రేషన్ చేశారు. ఒకే ఇంటి నెంబర్‌కు సంబంధించి రెండు రిజిస్ట్రేషన్లు జరగడం పై అనుమానాలు వెల్లువెత్తాయి. పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా, తాము ఈ అసెస్మెంట్ నెంబర్లను జారీ చేయలేదని స్పష్టం చేశారు. సబ్-రిజిస్టర్ స్పందిస్తూ, పంచాయతీ వెబ్‌సైట్‌లో నెంబర్లు ఉండటంతోనే రిజిస్ట్రేషన్ చేశామని తెలిపారు. అయితే ఈ నెంబర్లు వెబ్‌సైట్‌లో అనధికారికంగా చేర్చినట్లు ఇప్పుడు తేలుతోంది. రాజంపేట ఘటన గుర్తు ఇటువలే రాజంపేట మండలంలో ముగ్గురు కుటుంబ సభ్యుల భూమిని వారికి తెలియకుండానే ఒకే కుటుంబ సభ్యుడి పేరిట అసెస్మెంట్ నెంబర్ సృష్టించి, రిజిస్ట్రేషన్ చేశారు. బాధితులు వివాదం లేవనెత్తినప్పటికీ, అధికారుల ప్రయత్నాలు విఫలమయ్యాయి. బాధితులు కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు. ఆర్టీఐ ద్వారా వెలుగు స్థానికులు దాఖలు చేసిన ఆర్టీఐ అభ్యర్థనల ద్వారా ఈ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. దస్తావేజులేఖరి సామాన్య స్థాయి నుండి కోట్ల ఆస్తులు సంపాదించడం, అధికారులతో అనుచిత సంబంధాలు ఏర్పరచుకుని వ్యవస్థను దుర్వినియోగం చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఏసీబీ దృష్టి ఈ విషయంపై పత్రికల్లో కథనాలు ప్రచురితమైన తర్వాత, దోమకొండ సబ్-రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న అవకతవకలపై యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) దృష్టి సారించింది. అధికారులు సమాచారం సేకరిస్తున్నట్టు తెలిసింది. ప్రజల డిమాండ్
భిక్కనూరు, రాజంపేట, ఇతర గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పంచాయతీ వెబ్‌సైట్ భద్రతను పెంచాలని, ఇటువంటి అక్రమాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ముగింపుభిక్కనూరులో జరిగిన భూ కుంభకోణం గ్రామీణ పరిపాలనలో లోపాలు, అవినీతి చాందాలంలా వ్యాపించడాన్ని బహిర్గతం చేసింది. ఏసీబీ విచారణ పూర్తయ్యేలోపు బాధితులకు న్యాయం జరిగేలా ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# 28వ డివిజన్లో 55 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

వరంగల్ సిటీ నీలగిరి వార్త.
తూర్పు నియోజక వర్గం 28వ డివిజన్‌లో మున్సిపాలిటీ జనరల్ ఫండ్ రూపాయలు 55 లక్షల నిధుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసినటువంటి తూర్పు శాసన సభ్యురాలు, అటవీ దేవాదాయ శాఖ కొండ సురేఖ నగర మేయర్ గుండు సుధారాణి స్థానిక 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ స్థానిక ముఖ్య నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా స్థానిక 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ హంటర్ రోడ్డులో గల బొంది వాగు పూడికతీత వర్షపు నీరు పోవుటకు చర్రి పక్కన నుంచి దారి చేయించుటకు మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది . ఈ సందర్భంగా మంత్రి వెంటనే స్పందించి అధికారులతో చర్చించడం జరిగింది . ఈ సందర్భంగా నగర మేయర్ కూడా స్పందించి తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు సంతోషంగా కు నగర మేయర్ గందె కల్పన నవీన్ కి హర్షం వ్యక్తం చేశారు ఈ



కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకులు గోపాల నవీన్ రాజ్, పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, మడిపల్లి కృష్ణ, కాంగ్రెస్ 28 వ డివిజన్ అధ్యక్షులు కురమిళ్ళ సంపత్, శంకర్ సింగ్, జలంధర్ నరసింహారెడ్డి కనకాచారి, శ్రీనాథ్ కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు వడ్లకొండ ప్రవళిక , మమత , కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటింటికి బొట్టు పెట్టి బీఆర్ఎస్ సభకు ప్రచారం చేసిన కాపు సీతా లక్ష్మీ దంపతులు



నీల గిరి వార్త భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో
కొత్తగూడెం జిల్లా కేంద్రంలో పలువార్డుల వారిగా ఇంటింటికి బొట్టు పెట్టి 27న వరంగల్ జిల్లాలలో గల ఎలుకతుర్తి మండల కేంద్రంలో సభ వేదికగా జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ సభకు రమ్మని ప్రచారం చేసిన కాపు సీతాలక్ష్మీ -కృష్ణ దంపతులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వృద్ధిరాజు రవిచంద్ర, రేగా కాంతారావు, వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) పార్టీ 27న వరంగల్ జిల్లా లో ని ఎలుకతుర్తి సభా వేదికగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించనున్న రజతోత్సవ మహా సభకు ప్రజలు వేలాదిగా హాజరయ్యేలా కాపు సీతా లక్ష్మీ దంపతులు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి సభకు ఆహ్వానం పలుకుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ పట్ల గల నిబద్ధతతో, బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రతి కుటుంబాన్నీ కలిసి సభలో పాల్గొనాలని కోరుతున్నారు. ప్రజలతో బిఆర్ ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలిజేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక ఉచిత హామీలు ఇచ్చి ప్రజలను మోసాగించారని అన్నారు, ప్రత్యక్ష ప్రచారం చేయడం స్థానికంగా మంచి ఆదరణ పొందుతున్నారు. ఈ దంపతుల సేవా దృక్పథం, పార్టీ పట్ల ఉన్న అంకితభావం నమ్మకం ఇతరులకు ప్రేరణగా మారుతుందని పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో కాపు కృష్ణ, ఖాజా బక్ష్, షరీఫ్ మధు బాబు జాన్, ఈశ్వరి, సుమ, రమ్య కృష్ణ, తమ్మిశెట్టి నాగమని, పల్లవి, సుల్తానా, కతిజ, ఆషాపాసి, స్వాతి, నందిని, రాణి, వరలక్ష్మి, వాసుకి, మాలతీ, దేవి, శైలజ, అప్పు, నవత, సుమలత, పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్ , జై సంవి దాన్ అభియాన్ ర్యాలీలో పాల్గొన్న ఏఐసీసీ సెక్రెటరీ మాజీ పార్లమెంట్ సభ్యులు విశ్వనాథన్




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
48 వ డివిజన్ దర్గా జంక్షన్‌లో %ూా×జజ% సెక్రటరీ తెలంగాణా ఇంచార్జి విశ్వనాథన్ పెరుమాళ్, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందరరెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జై బాపు, జై భీం, జై సంవిదాన్ అభియాన్ భాగంగా రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో పాల్గొన్నారు.ముందుగా బి.ఆర్ అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహాత్మా గాంధీ అంబేద్కర్ ఫోటోలు రాజ్యాంగం పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ప్రజలకు రాజ్యాంగ విలువలను తెలుపుతూ భారీ ర్యాలీ నిర్వహించారు.
భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. 48వ డివిజన్ దర్గా జంక్షన్ లో %ూా×జజ% సెక్రటరీ %డ% తెలంగాణా ఇంచార్జి శ్రీ విశ్వనాథన్ పెరుమాళ్, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందరరెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజు తో కలిసి లివరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జై బాపు, జై భీం, జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ పాల్గొన్నారు. ఈసంధర్భంగా ఎంపీ డా.కడియం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, వ్యవస్థలను భారత రాజ్యాంగాన్ని కారాస్తూ ప్రజలకు కావాల్సిన సమాన హక్కులను స్వేచ్ఛలను అవమానపరుస్తూ పాలనసాగిస్తుందన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకొనే బాధ్యత అందరిపై ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడాలనే దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ మహాత్మా గాంధీ అనుసరించిన అహింస,శాంతి సిద్దాంతాలను అస్త్రాలుగా చేసుకొని రాజ్యాంగంలోని ఆర్టికల్స్‌ను వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకుసాగుతుందని ఎంపీ డా.కడియం కావ్య వివరించారు.ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి,కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, ఎర్రబెల్లి స్వర్ణ, స్థానిక కార్పొరేటర్ లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ , మాజీ మున్సిపల్ చైర్మన్



నీలగిరి వార్త :-
తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గుండా నారాయణ మనుమరాలు గుండ రఘునందన్ కుమార్తె వివాహ మహెూత్సవానికి విచ్చేసినటువంటి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొని వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. అదేవిధంగా వెళ్ళుట్ల అయ్యల లక్ష్మీనారాయణ పి ఎస్ ఎస్ మాజీ అధ్యక్షులు ఆయన సోదరులు అయ్యల శ్రీనివాస్ కుమారుని వాహానికి విచ్చేసి వారికి కూడా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా బిక్కనూర్ గ్రామానికి చెందినటువంటి నెల్లి గోపాల్ బామ్మర్ది అన్న కొడుకు పుట్టు పంచలు కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ కూడుముల సత్యనారాయణ హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సామెల్ ,మాజీ సర్పంచ్ తిమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఘంట సాయిలు మాజీ సర్పంచ్ మామిడి రవీందర్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి విల్లుట్లపేట గ్రామపార్టీ అధ్యక్షులు అంజయ్య , వెంకటాపూర్ గ్రామ మహేందర్, తిమ్మాపూర్ గంగారం తదితరులు పాల్గొనారు.

# సీఎం భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఏఐసీసీ సెక్రెటరీ మాజీ పార్లమెంట్ సభ్యుడు విశ్వనాథ్



వరంగల్ సిటీ నీలగిరి వార్త.
ఆదివారం భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ ఏఐసీసీ సెక్రటరీ, మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ పి విశ్వనాథన్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ ఈవో శ్రీమతి శేషు భారతి ఘన స్వాగతం పలికారు. పూజానంతరం ప్రముఖులకు అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు. వీరి వెంట వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ నాయిని రెడ్డి మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన దేవాలయ ప్రతిష్టాపన మహెూత్సవంలో పాల్గొన్న నగర మేయర్ గుండు సుధారాణి



హనుమకొండ నీలగిరి వార్త.
హనుమకొండ పరిధి 50 వ డివిజన్ నేషనల్ మార్ట్ (విష్ణు ప్రియ గార్డెన్స్) విద్యుత్ నగర్ లో శ్రీ వేంకటేశ్వర స్వామి నూతన దేవాలయ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఈ సందర్భం గా ఆలయానికి చేరుకున్న మేయర్‌కు అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ నెక్కొండ కవిత కిషన్ ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు నల్లా రాంరెడ్డి ఇంద్రసేనా రెడ్డి శివ కుమార్ సదయ్య వేణుగోపాల్ రెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వరంగల్ సిటీ నీలగిరి వార్త.
చిన్ననాటి స్నేహితులు... 20 ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకున్నారు. చిన్నప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఒకరినొకరు అలైబలై చేసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్న పుడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి వారిని శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. నగరంలోని రంగశాయిపేట శారదా విద్యా నిలయం హై స్కూల్ 2004-2005 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాలలో కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ కొమ్మినేని భూపాల్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ముఖ్య అతిథులుగా పిలుచుకున్నారు. ఈ సందర్భంగా భూపాల్ రావు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకున్న మీరు ఉన్నత స్థాయికి ఎదగడం చాలా ఆనందంగా ఉందనీ, మిమ్మల్ని చూస్తుంటే మాకు గత స్మృతులు గుర్తుకొస్తున్నాయని తెలియ జేస్తూ మీ అందరికీ మా యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. అనంతరం విద్యార్థులంతా ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ యాదలక్ష్మి ఉపాధ్యాయులు వంచనగిరి వెంకటేశ్వర్లు, కిషన్ ప్రసాద్, నాగ భూషణం, పంచకం నర్సయ్య, సంధ్యారాణి, పూర్వ విద్యార్థులు ఎండి జుబేర్, పి అవినాష్, ఆరిఫ్, రాజు, దినేష్, శ్రీకాంత్, శ్రీనివాస్, మమత, దీపిక, అనూష, రమాదేవి, సుమారు 40 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

